
వరంగల్: కరోనా మరోసారి కలవరపెడుతోంది. పొరుగు రాష్ట్రాల్లో కరోనా కేసులు నమోదు అవుతుండడంతో జిల్లా ప్రజలు హైరానా పడుతున్నారు. దేశంలో కొవిడ్, ఆ తరువాత ఒమైక్రాన్, ఇలా ఏ వేరియంట్ వచ్చినా జిల్లాలో కేసులు నమోదు అవుతున్నాయి. జిల్లా కేంద్రం వస్త్రోత్పత్తి రంగంలో ఉండగా, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దక్షిణ కాశీగా విరాజిల్లుతోంది. ఈక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి జిల్లాకు రాకపోకలు ఎక్కువగా సాగుతుంటాయి. మరోవైపు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి వస్తున్న కార్మికులతో పాటు ఇతర దేశాల్లోనూ ఉద్యోగం, చదువు రీత్యా వెళ్లిన వారు ఎక్కువగానే ఉన్నారు. రాకపోకలతో వైరస్ వ్యాప్తి జిల్లాలో ముందుగానే వెలుగుచూస్తోంది. గతంలో కొవిడ్ తరువాత వచ్చి ఒమైక్రాన్ కూడా రాష్ట్రంలో సిరిసిల్లలోనే తొలి కేసులు గుర్తించారు. ఈక్రమంలో ప్రపంచాన్ని స్తంభింపజేసిన కరోనా మహమ్మారి మరోసారి బయటపడడంతో జిల్లా ప్రజల్లో అప్రమత్తత మొదలైంది. వైద్యులు, ఐసీఎంఆర్ మాత్రం ప్రస్తుతం వస్తున్న వేరియంట్‌తో పెద్దగా ముప్పులేదని సాధారణ అప్రమత్తతే సరిపోతుందని సూచిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం కొవిడ్‌తో పాటు వర్షాకాలం సీజనల్ వ్యాధులను ఎదుర్కొనే దిశగా అలర్ట్ ప్రకటించింది. తీసుకోవాల్సిన సూచనలపై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు కూడా జారీ చేశారు.



ప్రజాజ్యోతి
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
వరంగల్
గురువారం 29-05-2025 పేజీలు : 9


# అప్రమత్తంగా ఉంటే చాలు..





- మళ్లీ కరోనా కలవరం
- కొత్త వేరియంట్‌తో ముప్పు లేదంటున్న వైద్యులు
- కొవిడ్, సీజనల్ వ్యాధులపై ప్రభుత్వం అలర్ట్
- గతంలో తీసుకున్న వ్యాక్సిన్‌తో పెరిగిన వ్యాధి నిరోధకత

## వదంతులు వ్యాప్తి చెందకుండా చర్యలు...

కొవిడ్‌పై వస్తున్న వదంతులు వ్యాప్తిచెందకుండా ప్రభుత్వం చర్యలు కూడా చేపట్టింది. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు కరోనాపై మాట్లాడాలని, అధికారులు ఎలాంటి ప్రకటనలు చేయవద్దని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దని ప్రభుత్వం సూచనలు చేసినట్లుగా తెలిసింది. సాధారణంగా వచ్చే జలుబు, దగ్గుకు ప్రజలు భయాందోళనలకు గురికావద్దని సూచనలు చేస్తున్నారు. మరోవైపు ఆక్సిజన్ నిల్వలు, బెడ్స్, అవసరమైన మందులు, మాస్కులు, ఆర్టీపీసీఆర్ పరీక్షల కిట్‌లు, ఇతర సామగ్రి అవసరాలపై ప్రభుత్వం నివేదిక కోరినట్లుగా తెలుస్తోంది.



8 లో..

## రాజీవ్ యువ వికాసంతో వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేయాలి

డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

# పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు ఏవీ...

## అధికారుల పర్యవేక్షణ కరువు

- మండలంలో పెట్రోల్ బంకుల యజమానుల నిర్లక్ష్యం..
- ఐదు పెట్రోల్ బంకుల్లో నిర్లక్ష్య ధోరణి
- అడగండి వినియోగించుకోండి అది మన హక్కు
- పెట్రోల్ బంకుల్లో ఈ సేవలు ఉచితం
- నియమాలకు మంగళం
- చేతులెత్తేసిన పెట్రోల్ బంకుల యజమానులు



3 లో..

## ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

**రాయపర్తి, మే 28, ప్రజా జ్యోతిః**
పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుబుధవారంనూతనధ్వజస్తంభం,మరియు,విగ్రహాప్రతిష్టాకార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాయపర్తి మండలం, ఆరెగూడెం గ్రామంలో గ్రామస్తుల కోరిక మేరకుశ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభం, మరియు విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు, ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షుడు హామ్య నాయక్,మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్దరబోయిన వెంకన్న వెంకన్న,పాలకుర్తి సోమేశ్వర్ దేవస్థానం చైర్మన్ కృష్ణమాచారి, కమిటీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు,మండల ముఖ్య నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అమెరికా పయనంపై ఎర్రబెల్లి మౌనం ప్రజలకు సమాధానం చెప్పండి!

**జనగామ (కొడకండ్ల) మే 28 (ప్రజాజ్యోతి) :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమి తర్వాత ప్రశాంత జీవితం కోసం అమెరికా పయనమా? లేక రాజకీయ జీవితంలో పరాజయం తర్వాత అక్కడే శరణు పొందాలనే ముందస్తు ప్రణాళికా? అన్న అనుమానాలు తీవ్రంగా వ్యక్తమవుతున్నాయని కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులు మసురం రవీందర్, దేశగాని నాగరాజు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ దయాకర్ రావు పై గెలిచిన ఎంఎల్ఏ యశశ్విని రెడ్డి కుటుంబ అవసరాల కోసమే అమెరికా వెళ్లినా వారు అడ్రస్ లేని ఎమ్మెల్యే అంటూ విమర్శించిన దయాకర్ రావు, తాబెదార్లు తానే ఇప్పుడు నిశ్శబ్దంగా అమెరికా వెళ్లడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయని వారన్నారు. దయాకర్ రావు పర్యటన అనుమానాలకు దారితీస్తుందని వారన్నారు, టీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వివాదానికి సంబంధించి పేరు వినిపించిన ప్రభాకర్ రావు అమెరికాలోనే ఉంటున్నారని, ఇప్పుడు దయాకర్ రావు కూడా అదే దిశగా వెళ్లడంతో, ఈ పర్యటన వెనుక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారన్నారు. దయాకర్ రావు రాజకీయ జీవితంలో సంపాదించిన సొమ్ముతో అమెరికాలో వ్యాపారాలు నెలకొల్పడం కోసం వెళ్లారా? లేక శాశ్వత నివాసం కోసం వెళ్లుతున్నారా? అనే ప్రశ్నలు ప్రజల నోట వినిపిస్తున్నాయన్నారు. ఫోన్ ట్యాపింగ్ లో ప్రభాకర్ రావు ఇండియాకు రావాల్సిన అవసరం ఏర్పడుతుందని ముందే గ్రహించి అమెరికా వెళ్లాడని ఆరోపణలు వినిపిస్తున్నాయని వారన్నారు. అమెరికా పోలీస్ యంత్రాంగం కూడా దయాకర్ రావు పర్యటనపై దృష్టిపెట్టాలన్నారు. ప్రజల నిధులతో మహారాజులా జీవించి చివరకు విదేశాలకు పారిపోవడం సహించదగిన విషయం కాదన్నదే సామాన్య ప్రజాభిప్రాయమన్నారు. ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎల్ బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి మిమ్మల్ని అమెరికాకు వెళ్తుంటే ఎందుకు మీకు సెండాప్ ఇచ్చి ధైర్యం చెబుతున్నారని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా చేయాలని పార్టీ నిర్ణయం చేస్తే మీరెందుకు అమెరికా వెళ్లారని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్ లో ముదుముక్కలాట లో ఏమి చేయాలో తోచక విశ్రాంతి కొరకు అమెరికా వెళ్తున్నారా జవాబు చెప్పాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐతరాజు రాజు, ఎన్నం శ్రీనివాస్, వెంకట్రాం, రాయపురం ఉప్పలయ్య పాల్గొన్నారు.



## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం విజయవంతం చేయాలి

**-మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం**



**రాయపర్తి, మే 28 ,ప్రజా జ్యోతిః**
వానాకాలం 2025 సన్నద్ధం లో భాగంగా మే 30 నుండి 12జూన్ వరకు రాయపర్తి మండల కేంద్రంలో రైతు ము%శీ%గిట్లో శాస్త్రవేత్తలు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం రెవిన్యూ గ్రామల వారీగా30 మే నుండి 12 జూన్, 2025 వరంగల్ జిల్లాలో 3 టీంలుగా ఏర్పడి శాస్త్రీయ బృందాలు పాల్గొంటున్నాయ్ అని మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచార లక్ష్యాలుఖరీఫ్ పంటలకు సంబంధించిన తాజాసాంకేతిక పరిజ్ఞానాల గురించిరైతులకు తెలియజేయడంసహజ (సేంద్రీయ) వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంసాయిల్ హెల్త్ కార్డుల ఆధారంగా పంట ఎంపికకు మార్గనిర్దేశం చేయడంఎరువుల సమతుల్య వాడకాన్ని ప్రోత్సహించడంసందేశ మరియు సమాచార సాంకేతిక సాధనాలు మరియు ఆధునిక పరికరాల వినియోగంతో స్మార్ట్‌వ్యవసాయాన్నిప్రోత్సహించడంప్రభుత్వ పథకాలు రైతులకు విస్తృతంగా చేరేలా చూడ టం.ప్రధాన ముఖ్యాంశాల ను తెలియజేయడం వ్యవసాయ డ్రోన్ల ప్రత్యక్ష ప్రదర్శనలుపంట వైవిధ్యీకరణ మరియు యంత్ర ఆధారిత వ్యవసాయం యొక్క నమూనాలురైతులు మరియు వ్యవసాయ శాస్త్రవేత్తల మధ్య ప్రత్యక్ష పరస్పర చర్చ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.రైతులు ఈ కార్యక్రమం లో భారీగా పాలుగొని,ఈ కార్యకర్మన్ని వినియోగించుకోవలసింగ విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలిపారు.

## అంత సిద్ధం చేసుకున్నా రైతన్నలు

**కొడకండ్ల రూరల్, మే 28 (ప్రజా జ్యోతి):**
కొడకండ్ల మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు చివరిదశలో ఉండటంతో.. వానాకాలం సీజను రైతులు సిద్ధమవుతున్నారు. తొలకరి వర్షాలు పడటం.. ముందస్తు రుతుపవనాల రాక ఈ సీజన్లో సాగుకు అనుకూలంగా మారనుంది. అలాగే ఈ నేల 25 తేదినా రోహిణి కార్తె ప్రారంభం అయింది. దీంతో వరిలో నారుమళ్లు సిద్ధం చేసుకోవడం.. పత్తి ఇతర ఆరుతడి పంటల విత్తనాలు విత్తుకోవడం ప్రారంభిస్తారు. ఇప్పటికే చాలాచోట్ల రైతులు వేసవి దుక్కులు సిద్ధం చేసుకున్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలు, సహకార సంఘాల ద్వారా పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ మండలంలో జాడలేదు.వానాకాలం సాగు ప్రణాళికలను వ్యవసాయశాఖ అధికారులు సిద్ధం చేశారు.

**ఈసారి ముందుగానే రుతుపవనాలు..**
వానాకాలం పంటల సాగులో నైరుతి రుతుపవనాల పాత్ర కీలకమవడంతో ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తున్నారు. నిర్ణీత సమయానికి ముందే ఈసారి నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశముందని భారత వాతావరణ శాఖ ఇటీవల స్పష్టం చేసింది. జూన్ మొదటి వారంలోనే రాష్ట్ర సరిహద్దులను తాకుతాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వర్షాలు కురిసేందుకు మరో పది రోజుల సమయం మాత్రమే ఉండటంతో రైతులు విత్తనాలు విత్తుకునేందుకు సిద్ధమవుతున్నారు.

**విత్తనాలు కొనే ముందు రైతుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

**– వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన దుకాణాల నుంచే విత్తనాలు కొనాలి.**



**– విత్తన ప్యాకెట్లు సీల్ చేయబడి, ధ్రువీకరణ పత్రం (ట్యాగ్) ఉన్న వాటినే ఎంచుకోవాలి.**

**– ప్యాకెట్ మీద గడువు తేదీ, రకం పేరు, లాట్ నంబర్, విత్తన కంపెనీ పేరు, డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండాలి.**

**– విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. బిల్లులో విత్తన రకం, లాట్ నంబర్, గడువు తేదీ, డీలర్ సంతకం, రైతు సంతకం ఉండాలి.**

**– విత్తనాలు మంచి నాణ్యత కలిగినవి, మొలకెత్తే శక్తి ఉన్నవి, తెగుళ్లు లేనివి ఉండాలి.**

**– ఏదైనా సమస్య వస్తే, నష్టపరిహారం పొందడానికి ఇది ఉపయోగపడుతుంది.**

**– ప్రైవేట్ దుకాణాల్లో కొనుగోలు చేసేటప్పుడు తక్కువ ధరతో ఎక్కువ దిగుబడి వస్తుందన్న మాటలను నమ్మి నకిలీ విత్తనాలు కొనవద్దు.**

## బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**పంచతంత్ర థీమ్ తో పార్క్ అభివృద్ధి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజాజ్యోతి) :**
బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జనగామ పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులుమంజూరు అయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంటను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేయాలనీ, సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి, 15 రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కుంట పూడికతీత పనులను కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి పట్టణ వాసులకు బతుకమ్మ కుంటని వాడుకలోకి తీసుక రావాలన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట మునిసిపల్ డిఈ రాజ్ కుమార్, ఏఈ మహిపాల్ పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు ఏవీ... అధికారుల పర్యవేక్షణ కరువు

**-మండలంలో పెట్రోల్ బంకుల యజమానుల నిర్లక్ష్యం..-ఐదు పెట్రోల్ బంకుల్లో నిర్లక్ష్య ధోరణి**

**-అడగండి వినియోగించుకోండి అది మన హక్కు -పెట్రోల్ బంకుల్లో ఈ సేవలు ఉచితం**

**-నియమాలకు మంగళం-చేతులెత్తేసిన పెట్రోల్ బంకుల యజమానులు**





**సంగెం,మే28(ప్రజాజ్యోతి):** పెట్రోల్ బంకుల యజమానులు వినియోగదారులకు విధిగా అందించాల్సిన సేవలు కొన్ని ఉన్నాయి మీకు తెలుసా..? తాగునీటి వసతి,మరుగుదొడ్లు,గాలి మిషన్ ఇలా.. ఈ సౌకర్యాలన్నీ బంకుల యజమానులు ఉచితంగా అందించాల్సినవే. ఈనియమాలుఅమలవుతున్నాయా..?వినియోగ దారులు ఈ విషయాన్ని గమనిస్తున్నారా..?ఉరుకులు,పరుగుల జీవితం..యాంత్రిక జీవన విధానంలో పేద,మధ్య తరగతి వర్గాల్లో అధిక శాతం ప్రజలు ద్విచక్ర వాహనాలు వాడుతున్నారు.ఒక్కో ఇంట్లో రెండు మూడు బైకులు సైతం ఉన్నాయి.మధ్య తరగతిలో కొద్ది మెరుగైన ఆదాయం ఉన్నా వారు సొంత కారును కలిగి ఉంటున్నారు.ఏ వాహనం నడవాలన్నా పెట్రోల్,డీజిల్ తప్పనిసరి.ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేస్తున్నారు.ఇంకా అనేక మంది కొత్త బంకులను స్థాపిస్తూనే ఉన్నారు.పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు అమలవుతున్నాయా.వినియోగదారులు ఆయా బంకుల యజమానులను ప్రశ్నిస్తున్నారా.?సంగెం మండల వ్యాప్తంగా 05 పెట్రోల్ బంకులు ఉన్నాయి.90 శాతం ఈ పెట్రోల్ బంకుల్లో మౌలిక సౌకర్యాలు అమలు కావడం లేదు.వరంగల్ జిల్లా సంగెం మండలంలో మొత్తం ఐదు పెట్రోల్ బంకులు ఉన్నాయి.పెట్రోల్ బంకులకు అనుమతి మంజూరు చేసేటప్పుడు యజమానులు 10 నియమాలను ఖచ్చితంగా పాటిస్తామని,అన్ని సౌకర్యాలు ఉండే విధంగా బంకులు నిర్వహిస్తామని సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా హామీ ఇస్తున్నారు.అనంతరం వారి ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారు.**మౌలిక వసతులు ఇలా..**ప్రధానంగా బంకుల యజమానులు వినియోగదారులకు ఎయిర్ మిషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా వినియోగదారులకు ఉచితంగా ఎయిర్ అందించాల్సి ఉంటుంది.డబ్బులు మాత్రం అడుగవద్దు.బంకు వద్ద ప్రథమ చికిత్స కోసం ప్రత్యేకంగా బాక్స్ ఏర్పాటు చేసి వాటిలో ఉండే మందుల పై గడువు తేదీ తప్పకుండా ఉండాలనే నిబంధన ఉంది.గడువు తేదీ అయిపోతే వాటిని వెంటనే బాక్స్ నుంచి తొలగించాలి.తాగునీరు,ఉచిత ఫోన్ సౌకర్యం,మరుగుదొడ్లు,ఫిర్యాదు బాక్స్,పెద్ద అక్షరాలతో ధరల పట్టిక,ఫైర్‌సేఫ్టీ డివైజర్స్,బిల్లు ఇవ్వడం,క్వాంటిటీ, క్వాలిటీకోసం 5లీటర్ల క్యాన్ ఇలా ప్రతిబంకులో వినియోగదారులకు సౌకర్యాలు ఉండాలని నియమాలు ఉన్నాయి.ఈ నియమాలకు ఆయా యజమానులు వాటికి మంగళం పాడుతున్నారు.మండలంలో ప్రతి పెట్రోల్ బంకులో నామమాత్రంగానే కేవలం రెండు మూడు సౌకర్యాలు తప్ప అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న పెట్రోల్ బంకులు ఏ ఒక్కటీ లేవు.కొంతమంది నిర్వాహకులు వినియోగదారులతో సఖ్యత లేకుండా దురుసుగా వ్యవరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.బంకుల్లో ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టింపులేనట్లుగా వ్యవరిస్తున్నారు.వినియోగదారులు మాత్రం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.పెట్రోల్,డీజిల్ సరఫరా చేసే కంపెనీలు సైతం డీలర్లకు ఆకర్షణీయమైన కమీషన్ ఇస్తూ బంకుల సంఖ్యను పెంచుతూ వస్తున్నాయి.అయితే నాణ్యత,సౌకర్యాలు తనిఖీ చేయాల్సినసంబంధితశాఖలైనపౌరసరఫరాలు,తూనికలు,కొలతల ం,రెవెన్యూ,విజిలెన్స్ తదితర విభాగాల అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు.దీంతో పెట్రోల్ బంకుల యాజమాన్యాలు యథేచ్ఛగా నిబంధనలకు తూట్లు పొడుస్తున్నాయి.ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రతీ పెట్రోల్ బంకును ఆకస్మికంగా తనిఖీలు చేసి 10సౌకర్యాలను పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక వినియోగదారులు కోరుతున్నారు. **ఐదు బంకుల పై పర్యవేక్షణ కొరవడింది:**మండలంలోని పెట్రోల్ బంకుల పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడింది. బంకులయజమానులుఇష్టారాజ్యంగా వ్యరిస్తున్నారు.రెండు మూడు బంకుల నిర్వాహకుల ప్రవర్తన దురుసుగా ఉంటోంది.మర్యాద పూర్తిగా కొరవడింది.కొన్ని పెట్రోల్ బంకుల్లో కల్తీ,తక్కువ క్వాంటిటీ కూడా ఉంటోంది.వినియోగదారులు పూర్తిగా నష్టపోతున్నా ఈ బంకులను పట్టించుకునే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు




# క్యాష్ లెస్ సిపిఎస్ ను రద్దుచేసి ఒపిఎస్ అమలు చేయాలి



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం క్యాష్ లెస్ సిపిఎస్ ను రద్దుచేసి ఒపిఎస్ అమలుచేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ డిమాండ్ చేశారు. ఈ నెల 29న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం అవుతున్న సందర్భంగా చర్చించే విషయాల్లో సిపిఎస్ రద్దు గురించి ప్రత్యేక అంశంగా చర్చించాలని,నేటి కమిటీ సమావేశంలో పాల్గొననున్న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకులు ఈ అంశంపై ప్రభుత్వానికి గుర్తు చేసి చర్చించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆ హామీ అమలు దిశగా చర్యలు చేసి వెంటనే క్యాష్ లెస్ సిపిఎస్ విధానాన్ని రద్దు పరుస్తూ నిర్ణయం తీసుకుని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు కానుకగా పాత పెన్షన్ విధానం తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలలో సంతోషాన్ని నింపాలని సంజీవ కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామకృష్ణగౌడ్



**టేకుమట్ల మే 28 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలం లోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో అమ్మగార్డెన్ ఫంక్షన్ హాల్లో రామక్రిష్టాపూర్(టి) వాస్తవ్యులు కొండ్ర రమేష్ కూతురు చి:ల:సౌ: లోహిత వెడ్స్ చి: బండారి విజయ్ కుమార్(జూనియర్ అసిస్టెంట్)వివాహ వేడుకల్లోపాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించిన. బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్,వారి వెంట బండెల వెంకటేశ్వర్లు,నూతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**రూ.12 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను పంపిణీ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**



**చెన్నారావుపేట మే28( ప్రజా జ్యోతి):** చెన్నరావుపేట మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా మహిళలకు రూ.12 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళ సమాఖ్యలకు 90 శాతం సబ్సిడీతో బస్సులను అందించి వాటిని ఆర్టీసీ లో పెట్టించి తద్వారా మహిళ సంఘాలు మరింత బలోపేతం చేస్తున్నామన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**డాక్టర్ సత్య శారద**



**ఖానాపూర్ మే 28( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని మ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెద్దమ్మ గడ్డ, మనుబోతుల గడ్డ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధంగాజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, వర్షం పడే అవకాశం ఉన్నప్పుడు టార్పాలిన్లు కప్పి ఉంచాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలు హమాలీలు సమకూర్చుకోవాలని తెలిపారు.గోనె సంచుల కొరత లేకుండా చూడాలి. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జిల్లా సహకార అధికారి నీరజ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన వరి ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**- సిపిఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**



**మరిపెడ,మే28(ప్రజాజ్యోతి):** యాసంగి పంట కు బోనస్ వస్తుందని నమ్మకంతో రైతులు పంటలు పండించారని,కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత బస్తాలు లేవని,లారీలు రావడం లేదని,నిర్లక్ష్యం చేస్తూ రైతులు మార్కెట్కు తెచ్చిన ధాన్యాన్ని తడిసి ముద్దయిన ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, తడిసిన ప్రతి పంటకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా శిక్షణ తరగతుల్లో భాగంగా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన నాలుగో రోజు జరిగిన కార్యక్రమానికి ఎస్ వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ధాన్యం బస్తాల తడిసి రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వాలు సకాలంలో పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతుల నష్టపోతున్నారని ఆయన తెలిపారు. అంతేగాక ఈ సంవత్సరం ఇప్పటికే 10 రోజుల ముందు ఋతుపవనాలు ఇప్పటికే వచ్చాయి కానీ ప్రభుత్వం దగ్గర వ్యవసాయ ప్రణాళికలు లేకపోవటం సిగ్గుచేటని ఆయన దుయపట్టారు.2021 ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయం ప్రణాళికను తయారుచేయడంలో రద్దు చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదేవిధంగా కొనసాగిస్తూ వస్తుందని ఆరోపించారు.రుణ ప్రణాళికలు సైతం ప్రకటించకుండా ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ఎలా ప్రారంభించాలని చూస్తుందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం దగ్గర ఎలాంటి అంచనాలు లేకుండా మరొకసారి రైతులను మోసగించాలని చూస్తుందన్నారు. వ్యవసాయ ప్రణాళికలు రుణ ప్రణాళిక లేకుండానే కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం అస్యాస్పదంగా ఉందన్నారు.రైతులకు ఎరువుల ధరల సబ్సిడీలను రద్దుచేసి ఎరువులకు, మందులకు ధరలు పెంచారని దీని ద్వారా రైతు మళ్లీ నట్లా మునిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వ్యవసాయ ప్రణాళికను రుణప్రణాళికను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతేగాక జిల్లాలో వ్యవసాయ కూలీల పని దినాలు రోజురోజుకుపడిపోతున్నాయని ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రకటించిన మొక్కుబడిగా ఇందిరమ్మ భరోసా ప్రకటించి ఈ రోజు వరకు కూడా కూలీలకు డబ్బులు చెల్లించలేదని వెంటనే వాటిని చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోను ప్రకటించకుండా ఐదేళ్ల నుండి నిర్లక్ష్యంచేస్తుందన్నారు. కనీసం జీవ ప్రకటించిన కార్మికులు అసంఘటితరంగా కార్మికులు వారు వారి కంపెనీలలో వేతనాలు పెంచుకోవడానికిఉపయోగపడుతుందని వీరయ్య ప్రభుత్వాలకు గుర్తు చేశారు. రైతులు,వ్యవసాయకూలీలు ,అసంఘటనగా కార్మికులను,పట్టించుకోవాలని లేకుంటే కార్మిక వర్గంఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

**- చెరువులు కుంటల మరమ్మతులేవి:- జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్:**గత సంవత్సరం జూలై, ఆగస్టు నెలలో తీవ్ర వరద తీవ్రతకు అనేక కుంటలు చెరువులు ధ్వంసం కాగా అట్లాగే ఆకేరు పాలేరు వాగులు దెబ్బతిన్నగా వాటికి ఈరోజు వరకు కూడా ఎలాంటి మరమత్తులు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మక నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి సాధన శ్రీనివాస్ అన్నారు. ఆనాడే ముఖ్యమంత్రి వచ్చి పురుషోత్తమాయగూడెం ఆఖరి బ్రిడ్జి తండావాసులకు హామీల వర్షం కురిపించిన,ప్రకటించిన హామీలు అమలు కాకపోగా కేంద్ర రాష్ట్ర బలగాలు తనిఖీలు చేసిన నేటికీ రైతులకు తగినంతగా నష్టపరిహారం అందలేదని తెలిపారు.మళ్లీ వర్షా బావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ స్పందించి కుంటల చెరువులను వెంటనే మరమ్మతులు చేయడానికి ప్రభుత్వంతో చర్చించి,చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సువర్ణపు సోమన్న, ఆకుల రాజు, అలవాల వీరయ్య,కుంట ఉపేందర్,కందనూరి శ్రీనివాస్,మండల కార్యదర్శి మధుసూదన్,నాయకులు బాణాల రాజన్న,జిన్న లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్,కొండ ఉప్పలయ్య కందాల రమేష్,గార్ల మండల కార్యదర్శి అలవాల సత్యవతి,దొంతు మమత, పాల్వాయి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు శ్రీనివాస్ రెడ్డి భారీ విరాళం



**రాయపర్తి, మే 28, ప్రజా జ్యోతి:** మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో నూతన ద్వజస్తంబ ప్రతిష్టాపనకు బుధవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 21,000 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. దైవారాధన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. గ్రామ ప్రజల కోరిక మేరకు ధ్వజస్తంభ నిర్మాణం కోసం మీరు అలా అని అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు గాజులపాటి నర్మద,ఐత రాంచందర్,చందు రాము,పెండ్లి సుధాకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, వంగాల నర్సయ్య, తోట నర్సింగం,యోగనందం, సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మే 31 న హలో మాదిగ చలో వరంగల్ విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 28 (ప్రజా జ్యోతి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోనీ వివిధ గ్రామాల అధ్యక్షులు మే 31 వరంగల్ కు తరిరావాలని



మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా వరంగల్ లో మే 31 న జరుగబోయే మహా ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ అన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు చేసి సమాజానికి సామాజిక న్యాయం అంటే మందకృష్ణ మాదిగ ఉద్యమమని భావించి కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ ఇవ్వడం జాతి యొక్క గొప్ప విశేషమని అందులో భాగంగా మన అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ ని యావత్ జాతి యే కాకుండా అన్ని వర్గాల వారు అన్న ని సన్మానించడం జరుగుతుందనీ అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి వందలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని రవితేజ, చింతకుంట్ల సదానందం, లింగాల సుశాంత్, బెల్లంపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ వసంతలను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**గాయపర్తి, మే 28 ,ప్రజాజ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారంరాయపర్తి మండల కేంద్రం గుబ్బేట తండా లోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గుగులోత్ పాండు కుమారుడు నవీన్ - వసంత ఎంగేజ్మెంట్ కార్యక్రమం లో పాల్గొని నవీన్ వసంతలను ఆశీర్వదించినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులుఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, స్థానిక నాయకులు శ్రీనివాస్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం.**

**మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అమరావతి.**

**రాయపర్తి, మే 28 ,ప్రజా జ్యోతి:**స్వర్ణ భారతి మండల సమాఖ్య 15వ వార్షిక మహాసభ మండల సమాఖ్య అధ్యక్షురాలు తాళ్లపల్లి అమరావతి అధ్యక్షతన బుధవారం మండల సమాఖ్య కార్యాలయంలో వార్షిక మహాసభను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల సమాఖ్య యొక్క ప్రగతి



నివేదిక మరియు ఆర్థిక నివేదికలు సమర్పించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం 2024 25 గాను మండల సమాఖ్య కు మూడు లక్షల ఇరవై వేల రూపాయలు లాభం రావడం జరిగింది స్నేహ సంఘాలు, ఇన్సూరెన్స్ పథకాలు, బ్యాంకు లింకేజ్, ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్, వ్యవసాయం మరియు వ్యవసాయతర కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఏపిఎం రాపాక కిరణ్ కుమార్, సీసీలు దేవేంద్ర, అనిత, పావని, వినోద, యాదగిరి, మండల సమాఖ్య పాలకవర్గం అభేద, మమత, అకౌంటెంట్ శైలజ, ఆపరేటర్ శారద, ఎఫ్ పి సి చైర్మన్ మమత, వివో ఏలు, వివో అధ్యక్షురాలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొడకండ్ల మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు**

**జనగామ (కొడకండ్ల) మే 28 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయటం పట్ల బుధవారం కొడకండ్ల మండల కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాదులో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డిలను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుతో మండల విద్యా రంగానికి కొత్త ఊపొస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వలస కూలీ, వ్యవసాయ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు స్థానిక విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందన్న విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి



నూనెముంతల సోమనరసయ్య, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, హమ్య నాయక్, కీసర సునీల్ రెడ్డి, ధరావత్ రాజేష్ నాయక్, దూదిమెట్ల యాకేష్ యాదవ్, ఎండి కలీం, మురారిశెట్టి అంజయ్య, బత్తుల వెంకన్న, పనస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**పర్వతగిరి, మే 28 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. రాబోయే కొద్ది గంటల్లోనే భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున రైతులు మార్కెట్కు తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. సరియైన మ్యాచర్ రానందున, మిల్లర్స్ వారు తీసుకోనందున మ్యాచరు వచ్చేంతవరకు రైతులు వరి ధాన్యాన్ని తార్పాల్ సీట్లను కప్పుకొని కాపాడుకోవాలని సూచించారు. యాసంగి పంట సకాలంలో నాటు వేసిన చొ ఇలాంటి ఇబ్బందులు ఉండవని, వర్ధన్నపేట రాయపర్తి మండలాల్లో రైతులు ముందస్తుగా నాట్లు వేసుకోనందున వేసుకున్నందున కాంటాలు పూర్తి అయినాయని తెలిపారు. రైతులకు ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ను తెలియపరచి అవసరం మేరకు వినియోగించుకోవాలని సూచించారు. రైతులతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ వారికి



ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సివిల్ సప్లై, తదితర అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ పిడి సులోచన దేవి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సివిల్ సప్లై అధికారులు కిష్టయ్య మధుసూదన్, స్థానికా తహసిల్దార్ వెంకటస్వామి, ఏపీఎం కృష్ణమూర్తి ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి

**రజతోత్సవ సభ గోడపత్రిక ఆవిష్కరణ.**



**భూపాలపల్లి రూరల్, మే28 (ప్రజాజ్యోతి):** తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (%ం%143) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిఆర్ లెనిన్ పిలుపునిచ్చారు.తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాల సభ గోడపత్రిక ను బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను,ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ దని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆర్ లెనిన్ జిల్లా నాయకులు కేక్కర్ల జగన్ ,అడ్డగట్ల శ్రీధర్ ,బండారి రాజు, శేఖర్ నాని తిక్క ప్రవీణ్, జాలిగం రాజు, ఇమ్రాన్, శ్రీనివాస్, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి లో దొంగనోట్ల కలకలం




**పర్వతగిరి, మే 28 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో దొంగ నోట్ల చలామణి వ్యవహారం కలకలం సృష్టిస్తోంది. మండల కేంద్రానికి చెందిన దుర్గా శ్రీ వైన్ షాప్ లో గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రోజు మద్యం కొనుగోలు చేసారు. వారు ఇచ్చిన డబ్బుల్లో దొంగ నోటు వచ్చినట్లు మీడియా కు తెలిపి మండల ప్రజలు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని షాప్ నిర్వాహకులు సూచించారు. తన వ్యాపారంలో వచ్చిన డబ్బులను గురువారం బ్యాంకులో డిపాజిట్ చేయడానికి వెళ్లగా బ్యాంకు అధికారులు దొంగ వంద రూపాయల నోట్లు 2, 500 వందల రూపాయల నాటు ఒకటి గుర్తించినట్లు తెలిపాడు. దొంగ నోట్లు మండలంలో చలామణి చేస్తున్నారనే వ్యవహారం మండలంలో కలకలం సృష్టించింది.

# హలో మాదిగ చలో వరంగల్

**ఎమ్మార్పీఎస్ నాయకుల మీడియా సమావేశం**



**లింగాల గణపురం, మే, 27 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ ప్రధాన కూడలి వద్ద మీడియా సమావేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలీషా మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు తీసుకొని ఢిల్లీ నుండి ఈనెల 31న వరంగల్ కు విచ్చేయుచున్న మందకృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు.భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని అందుకోవడం మాదిగ జాతికే గర్వకారణం అన్నారు. మూడు దశాబ్దాల అలుపెరుగని సామాజిక ఉద్యమ పోరాటాల ద్వారా మాదిగలే కాకుండా సబ్బండ వర్గాలకు న్యాయం చేసిన నాయకుడు తమ పోరాటాల ద్వారా పాలకుల మెడలు వంచి పలు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ప్రజా నాయకుడు మందకృష్ణ మాదిగ అని కాళోజీ కళాక్షేత్రం వరంగల్ లో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఇనుముల నర్సయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేష్ మాదిగ విహెచ్పిఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు గద్దం సోమరాజు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గండి కరుణాకర్ మాదిగ, బత్తిని నరసింహ మాస్టి, ఎంఎస్పి జిల్లా నాయకులు ప్యాట యాదయ్య మాదిగ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కుంటి రాంచందర్ మాదిగ విహెచ్పిఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ నేత గద్దం అంజయ్య, ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శులు చింతల కనకరాజు మాదిగ, రాపాక రఘుపతి మాదిగ, గట్టగల్ల బాబు మాదిగ, గద్దం నాగరాజు మాదిగ, సీత అనిల్ మాదిగ, విహెచ్పిఎస్ గ్రామ అధ్యక్షులు పోరెడ్డి భూపాల్ రెడ్డి, మండల నాయకులు కొత్త భరత్ మాదిగ, సందెన చందు మాదిగ, రాగల్ల మహేందర్ మాదిగ, గట్టగల్ల అనిల్ మాదిగ, ప్రవీణ్ మాదిగ, నక్క వంశీ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్

**టేకుమట్ల మే 28 ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్ల మండలంలోని ఎంపేడు గ్రామానికి చెందిన బిజెపి మండల నాయకులు చాటకోళ్ల తిరుపతి తల్లి క్రీ:శే: వీరమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా బుధవారం దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారికుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి వారికి బిజెపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని బిజెపి మండలపార్టీ అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కూర సురేందర్ రెడ్డి,బిజెపి పార్టీమండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య,శ్రీపతి శివ, అనిల్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు

**గణపురం ప్రజాజ్యోతి మే 28:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జేష్ట మాసం గ్రీష్మ రుతువు తదియ బుధవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాలలో భాగంగా పంచామృతాలు సరస్వతి పుష్కర జలంతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.



## సరస్వతి పుత్రుడు కుశ్వంత్ ను సన్మానించిన ముదిరాజ్ మహాసభ నేతలు

**గణపురం ప్రజా జ్యోతి మే 28:**
ఉన్నత విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న సరస్వతి పుత్రుడు ఎంపటి కుశ్వంత్ ను బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కుష్వంత్ స్వగృహంలో ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏయిమ్స్ న్యూ ఢిల్లీ అల్ ఇండియా ఇనిస్ట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ లో జాతీయ స్థాయిలో 9వ ర్యాంక్ సాధించిన సందర్భంగా ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆకుల సుభాష్ తండ్రి చిన్న తనంలోనే మృతి చెందినప్పటికీ అమ్మ అనిత కుట్టుమిషన్ నడుపుతూ జీవనం సాగిస్తూ కుశ్వంత్ చదువుపట్ల తాను ప్రోత్సాహం చూపుతూ ఈ స్థాయిలో నిలిపినందుకు కుష్వంత్ అమ్మకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ముదిరాజ్ పరస్పర సహకార సంఘం అధ్యక్షులు వెలగం అంజయ్య ముదిరాజ్ టౌన్ అధ్యక్షులు ఆకుల సాంబయ్య ముదిరాజ్ జిల్లా నాయకులు కూరపకాల చందు ముదిరాజ్ బెనికి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గణపురం ప్రజాజ్యోతి మే28:**
గణపురం మండలం చెల్పూర్ గ్రామం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చెల్పూరులో 2007 -08 ఎస్ఎస్సి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు. కూనారపు రమేష్, నక్క రాజశేఖర్, జెట్టి శివ, చీటీ సుజాత,రేవెల్లి వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని రూపొందించి నిర్వహించడం జరిగింది. అప్పుడు విజ్ఞానం , విద్యాబుద్ధులునేర్పిన గురువులు, ఆది రెడ్డి సార్, సంపత్ సార్, మధుసూదన్ రెడ్డి, సారయ్య సార్, కుమారస్వామి సార్, స్వామి సార్, మూర్తి సార్, సాంబయ్య సార్, పద్మ రేఖ మేడం, జ్యోతి రాణి మేడమ్, మంజుల మేడం, ప్రస్తుత స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొలువుల అశోక్ గారు పాల్గొనడం జరిగింది. పూర్వ విద్యార్థులు తమ ఆత్మీయ స్నేహాన్ని, గురువులతో ఉన్నటువంటి ఆత్మీయ అనుబంధాన్నీ గుర్తు చేసుకున్నారు, ఆత్మీయ పలకరింపులు సంతోషాలు , చిన్ననాటి గత స్మృతుల గుర్తు చేసుకోవడం జరిగింది. వారి మధ్యన ఉన్నటువంటి స్నేహం చిరకాలం నిలవాలని ఒకరిని ఒకరు పలకరించుకొని చక్కటి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది.

## విద్యుత్ షాక్ తో ఆరు పాడి గేదెలు మృతి

### ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతుల విజ్ఞప్తి



**గణపురం ప్రజాజ్యోతి మే 28:**
గణపురం మండలంలోని ధర్మారావుపేట శివారులో విద్యుత్ షాక్ తో 6 పాడి గేదెలు మృతి చెందాయి. పరశురాంపల్లి గ్రామానికి చెందిన బాధిత రైతులువీరగోని ఓదెలు పెగ్యాపురం ఐలయ్య ఉడుత మల్లయ్య మంనుర్తి కొమురయ్య మంనుర్తి అశోక్ కొదారి బాబు తెలిపిన వివరాల ప్రకారం తమ కుటుంబాలకు జీవనోపాధిగా ఉన్న పాడి గేదెదలను మేత కోసం బుధవారం ఉదయం వెలు తుండగా ధర్మ రావు పేట శివారు గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి చెట్లు విరిగి కరెంటు తీగల పై పడడంతో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి వైర్లు కింద పడిపోయాయని పంటపొలాల్లో ఉన్న విద్యుత్ లైను కింద పడడంతో మేతకు వెళ్లిన గేదెలు వైర్లకు తగిలి మృతి చెందినట్లు తెలిపారు. తమ కుటుంబాలకు జీవనోపాధిగా ఉన్న పాడిగేదెలు మృతితో సుమారు 3 లక్షల నష్టం జరిగినట్లు వెల్లడించారు. ఈ విషయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సిరికొండ

**టేకుమట్ల మే 28 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెద్దవేన రమేష్ హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ,శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి హాస్పిటల్ కు పోయి మృతదేహన్ని సందర్శించి నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి పరమార్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి భవిష్యత్తులో ఎలాంటి ఆపద వచ్చిన తోడుండి ఆదుకుంటామని భరోసా ఇచ్చాడు.



## వాడబలిజ సేవాసంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు సన్మానం

**వెంకటాపురం,మే 28 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో నూతన తహసిల్దార్ గా మంగళవారం బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ వేణుగోపాల్ కు బుధవారం తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవ సంఘం ఆధ్వరంలో ఘనంగా స్వాగతం పలుకుతూ సాల్వాతో సత్కరించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ..వెంకటాపురం మండల కేంద్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్నటువంటి వాడబలిజ కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వపరంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన వాడపల్లి కులస్తులకు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్,రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున్ రావు,ములుగు జిల్లా ముఖ్య సలహాదారు బద్ది ఆదినారాయణ,మండల అధ్యక్షులు బొల్లె సునీల్,వాజేడుమండలఅధికారప్రతినిధిబొల్లెఆదినారాయణ,కార్యదర్శిబోగ టవిజయబాబు,మల్లికార్జున్,పోతురాజు,వెంకటేష్,సారయ్య,చిట్టిబాబు,కన్న య్య,నాగేంద్రబాబు,శ్రీను,జోగారావు,రమేష్,యశ్వంత్,వినయ్,నరసయ్య, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల,మే 28, ప్రజా జ్యోతిః



పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా వివాహం చేసుకున్న జంటలకు కల్యాణ లక్ష్మి పథకం ఒక వరంగా ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పార్టీలకు అతీతంగా కల్యాణ లక్ష్మి ఇవ్వడం ఎంతో గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికుడ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, శ్రీ కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచ్ పర్నెం మల్లారెడ్డి, కోతపెల్లి రవి, చాద తిరుపతి రెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, ఏఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, ఏజీపీ లక్కం శంకర్, కాంగ్రెస్ నాయకులు ఎకు రవికుమార్, ఎండి షఫీ, గోవింద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలు చేసినవారికి పదవులు

**జిల్లా కార్యవర్గ సభ్యులుగా భాష బోయిన సంతోష్.**

**సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఉట్కూరి ప్రణీత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక..**






**ఎల్కతుర్తి మే 28 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం నుండి విద్యార్థి ఉద్యమ నాయకులుగా రాణించి 26, 27 తేదీలలో సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలో భాష బోయిన సంతోష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, ఉట్కూరి ప్రణీత్ గౌడ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయం. గత కొన్ని సంవత్సరాలుగా ఎల్కతుర్తి మండలం నుండి విద్యార్థి ఉద్యమంలో ప్రయాణం మొదలుపెట్టి అనేక రకాల ఉద్యమాలు, పాఠశాల సమస్యలపై, హాస్టల్ సమస్యలపై స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదలపై ఎన్నో రకాల ఉద్యమాలు చేసి ఎన్నో కేసులు మీద వేసుకొని చివరికి జైలు జీవితం గడిపి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎనలేని కృషి చేస్తూ జిల్లా స్థాయిలో విద్యార్థి ఉద్యమంలో గుర్తింపు తెచ్చుకున్న ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామం ముద్దుబిడ్డ ప్రస్తుతం ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కామ్రేడ్ భాష బోయిన సంతోష్ సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనందున అదేవిధంగా ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ ముద్దుబిడ్డ ప్రస్తుతం ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉట్కూరు ప్రణీత్ గౌడ్ సిపిఐ హనుమకొండ జిల్లా సమితి సభ్యునిగా ఎన్నికైనందున ఇది మన ఎల్కతుర్తి మండలానికి గర్వకారణం అని వారు మరింత విద్యార్థి ఉద్యమంలో సిపిఐ పార్టీలో అంచలంచలుగా ఎదిగి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించాలని కోరుకుంటూ వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఘన స్వాగతం పలుకుదాం



**వెంకటాపురం,మే 28 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం పద్మశ్రీ అవార్డు తీసుకొని ఢిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున కదలి రావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి,ములుగు జిల్లా ఇన్చార్జ్ దుడ్డు రామకృష్ణ మాదిగ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం ఎస్సీ మర్రిగూడెంలోని చర్చి ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశ ముఖ్య అతిథులు దుడ్డు రామకృష్ణ మాదిగ,ఎంఎస్పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ,ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరి కరుణాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ..భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న గౌ.పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి వెంకటాపురం మండలంలోని ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్,దాని అనుబంధ సంఘాల శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని అన్నారు.అదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు.అనుబంధ సంఘాల నాయకులు,కవులు,కళాకారులు,విద్యార్థులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుడ్డేటి చంటి మాదిగ,అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్మాదిగ,ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్సీనియర్నాయకులుయాసం వెంకటేష్,నవీను,వంశి,ఆనంద్,నాగార్జున,స్వామి,తరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు ఉచిత వైద్య శిబిరం

MEDICOVER HOSPITALS WARANGAL



**వరంగల్ సిటీ, మే28(ప్రజాజ్యోతి):** వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వారు నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో వికలాంగుల కోసం బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె. అనిత రెడ్డి (అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలు, వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలు) హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో మెడికవర్ హాస్పిటల్కు చెందిన ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జన్నాత్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొని సేవలు అందించారు. మెడికవర్ యాజమాన్యం తరఫున ఉచితంగా పండ్లు, మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. అనిత మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా డాక్టర్లు మరియు సిబ్బంది చూపిన కృషి అభినందనీయని అన్నారు. మెడికవర్ హాస్పిటల్ ఎల్లప్పుడూ సామాజిక సేవలో ముందుండడం హర్షణీయ విషయం అని పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని మెడికవర్ యాజమాన్యాన్ని సూచించారు. ఈ శిబిరంలో దాదాపు 70 మంది మానసిక వికలాంగులకు ఉచిత పరీక్ష నిర్వహించి మందులు అందజేశారు.

# సభ్యుల పరస్పర సహకారంతో పొదుపు సంఘాల అభివృద్ధి

**సహా వికాస మేనేజర్ లక్ష్మణ్-వీరభద్ర పురుషుల పొదుపు సమితి అధ్యక్షులుగా గాజుల సతీష్ ఉపాధ్యక్షులుగా ఎల్లి బొందయ్య**





**భీమదేవరపల్లి, మే 28 ప్రజా జ్యోతి....** సభ్యుల పరస్పర సహకారంతో పొదుపు సంఘాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయని సహా వికాస మేనేజర్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తకొండ బీఆర్కే ఫంక్షన్ హాలులో ముల్కనూరు పురుషుల పొదుపు సమితి -2 పదవ వార్షిక మహాసభ అధ్యక్షులు గాజుల సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు పొదుపు చేసుకున్న నిధులు కష్టకాలంలో వారి కుటుంబాలకు ఆర్థిక చేయూతగా మారుతాయన్నారు. ముల్కనూరు పురుషుల పొదుపు సమితి -2లో 14 సభ్య సంఘాలు ఉండగా ఉన్నాయ న్నారు.పొదుపుల నుండి వచ్చిన లాభాన్ని బోనస్ రూపేణ పంపిణీ చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సహవికాస డీవీ సుమలత, డీవ ఈశ్వర్, ముల్కనూరు పొదుపు సమితి 1 అధ్యక్షులు జాన ప్రవీణ్, డైరెక్టర్ లు అల్లం శ్రీనివాస్, ఎల్లి బొందయ్య, భూక్య సమ్మయ్య, బొల్లంపెల్లి చిన్న రాములు, భూక్య చంద్రు, బర్రె ప్రతాప రెడ్డి, ఎస్ డీ జబ్బర్, కొలుగూరి మధుకర్, అయిత రవీందర్, నిలిగొండ మల్లయ్య, గుర్రపు కుమారస్వామి, అన్నవేన రాజు, కంకల సదానందం, పిట్టల ఐలయ్య, దుర్గనపల్లి రాజేశ్వర్ రావు, చింత రమేష్, ఆకుల రాజు, షేక్ ఆలీ, వెన్నం లింగారెడ్డి, జేరిపుల రాజు, నిమ్మశెట్టి రాం సృజన్, దాసరి రవీందర్, గణకులు గజ్జెల రవీందర్, కుమారస్వామి, పొదుపు సంఘాల డైరెక్టర్ లు పాల్గొన్నారు. కాగా, వీరభద్ర పురుషుల పొదుపు సమితి అధ్యక్షులుగా గాజుల సతీష్, ఉపాధ్యక్షులుగా ఎల్లి బొందయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కొత్తకొండ వీరన్న వ్యవసాయ భూములు కౌలుకు వేలం

భీమదేవరపల్లి మే 28 ప్రజా జ్యోతి.... కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం భూములు నేడు కౌలుకు తీసుకునే ఉత్సాహవంతులు వేలంలో పాల్గొనగలరని కార్యనిర్వాహాధికారి పి. కిషన్ రావు తెలిపారు. దేవస్థానం పరిధిలోగల దేవాలయ భూములు వ్యవసాయం చేసుకునే రైతులకు కౌలుకు నిమిత్తం బహిరంగ వేళములు నిర్వహించబడుతున్నాయని వీటిలో దేవాలయం నిర్ణయించిన డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.




## విపత్తులపై వాలంటీర్లకు శిక్షణ తరగతులు




పరకాల, 28, ప్రజా జ్యోతి:పరకాల పురపాలక సంఘంలో బుధవారం రోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల సంస్థచే విపత్తు నిర్వహణలో భాగంగా పట్టణంలోని 80 మంది వాలెంటర్లకు ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడం గురించి వివిధ శాఖలకు చెందిన నిపుణులచే శిక్షణ తరగతుల కార్యక్రమం పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ విపత్తు సంస్థ ద్వారా వాలంటీర్లు శిక్షణ పొందడం గొప్ప అవకాశం అని, శిక్షణ పొందిన వాలంటీర్లు ఏమైనా విపత్తులు వస్తే వెంటనే ప్రజలకు అందుబాటులో ఉండి ఆదుకుంటారని అన్నారు.పరకాల మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ వైపరీత్యాలు ప్రకృతి పరంగా సహజంగా ఏర్పడినప్పుడు శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సేవలను ప్రజల రక్షణ కోసం వినియోగించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ భద్రయ్య, మెప్మా ఎడిఎంసి సతీష్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావుల వద్ద మోటర్లు ఎత్తుకెళ్లుతున్న దొంగల అరెస్ట్



దామెర, మే 28 (ప్రజాజ్యోతి)::

వ్యవసాయ బావుల వద్ద మోటర్లు దొంగతనం చేసి, కాపర్ వైర్లు అమ్ముకుంటున్న దొంగలను దామెర పోలీసులు అరెస్టు చేశారు. దామెర మండలం వెంకటాపూర్, పులుకుర్తి గ్రామ శివారులోని వ్యవసాయ భూముల లోని, సుమారు 11 మంది రైతులకు చెందిన వ్యవసాయ బావులకు గల కరంట్ మోటార్ వైర్ లు కట్ చేసి గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లగా అట్టి వారిని గుర్తించటానికి పరకాల ఏసీపీ సతీష్ బాబు సూచనల మేరకు శాయంపేట సీఐ రంజిత్ రావు సలహా తో దామెర ఎస్ఐ కొంక అశోక్ పోలీస్ సిబ్బంది తో పెట్రోలింగ్ నిర్వహించి లకావత్ రాజు (నివాసం: దామరంచ గ్రామం, గూడూరు మండలం, మహబూబాబాద్ జిల్లా), లునావత్ మోది లాల్ (నివాసం: బొమ్మకల్ గ్రామం ,పెద్ద వంగర , మహబూబాబాద్ జిల్లా), లునావత్ చందు లాల్ (నివాసం: బొమ్మకల్ గ్రామం ,పెద్ద వంగర , మహబూబాబాద్ జిల్లా), లునావత్ చందు లాల్ (నివాసం: బొమ్మకల్ గ్రామం ,పెద్ద వంగర , మహబూబాబాద్ జిల్లా) వీరందరి ప్రస్తుతం నివాసం: ఎస్ఆర్ నగర్, వరంగల్ అను వారిని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసంతో వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేయాలి

**-డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క.-లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాలపై శిక్షణ.**

**-జూన్ 2న లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ.**

**- జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం.**






హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 28, ప్రజా జ్యోతి:

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసి పక్కాగా గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పొందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.ప్రభుత్వము మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పొందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్చార్జి అదనపు కలెక్టర్ లు వైవి గణేష్, మేన శ్రీను, ఈ డి ఎస్సి కార్పొరేషన్ బాలరాజు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చలో 31న వరంగల్..

**ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్ రావు మాదిగ**



టేకుమట్ల మే 28 ప్రజాజ్యోతి న్యూస్:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ నాయకులు భూపాలపల్లి ఇన్చార్జి మంద వెంకటేశ్వర్ రావు మాదిగ మాట్లాడుతూ భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగా వస్తున్న సందర్భంగా ఘనస్వాగతంపలకడానికి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలు శ్రేణులుజాతీయస్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం10 గంటలకు వరంగల్ రైల్వేస్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఎంఆర్పిఎస్%d%ఎంఎస్పి జిల్లా నాయకులు అంబాల చంద్రమౌళి, జిల్లా నాయకులు రామ్ రామచందర్, మండలం గౌరవ అధ్యక్షులు మచ్చ సారయ్య,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్, ఎల్కటి నరసయ్య, గడ్డం నరసయ్య, రేణిగుంట్ల శీను, రేసుకుంట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

